www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
04 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## బోడుప్పల్ లో రెవిన్యూ ఆఫీసర్ చేతివాటం

బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు ఏప్రిల్ -2023 మాసంలో రెండు రోజులు ఆస్తి పన్ను జమ వివరములు లేకపోవడంతో, అంతర్గత ఆడిట్ నిర్వహించి సుమారు 30.00లక్షలు

2



## మెస్ రెన్యూవల్ చేయండి

ఓయూ స్టూడెంట్ డీన్ ప్రొఫెసర్ రాజేందర్ నాయక్ కు 3000వేల రూపాయలతో మెస్ రెన్యువల్ చేయాలని బుధవారం వినతిపత్రం విద్యార్థులు వినతిపత్రం సమర్పించారు.

2



## ప్రగతి పథంలో తెలంగాణ పల్లెలు

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ పల్లెలు ప్రగతిపథంలో పయనిస్తున్నాయని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభ్బృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు.

4








# ప్రజల గుండెల్లో చిరంజీవిగా ప్రసూన్

- కుమారుని పేరుపై గోపన్న సేవలు అమోఘం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

**షాద్ నగర్ ,విశాలభారతి:** తాను చనిపోయి భౌతికంగా మన మధ్యలేకపోయిన తండ్రి యెన్నం గోపాల్ రెడ్డి కుమారుని పేరుపై చేస్తున్న సేవాకార్యక్రమాల ద్వారా ప్రజల గుండెల్లో చిరంజీవిగా ప్రసూన్ రెడ్డి నిలిచిపోయాడని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం ప్రముఖ కాంట్రాక్టర్ యెన్నం గోపాల్ రెడ్డి కుమారుడు కీర్తిశేషులు ప్రసూన్ రెడ్డి 40వ జయంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం సంగెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిధిగా హాజరై ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. గోపాల్ రెడ్డి కుమారుడు చనిపోయి దాదాపు 20 సంవత్సరాలు గడుస్తున్న అతని యాదిలో పేద ప్రజలకు సేవ చేసుకుంటూ

..మిగతా 2 లో





## పటాన్ చెరులో ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహం

- అతి త్వరలో విగ్రహ ఆవిష్కరణ, ఏర్పాట్లు పూర్తి
- గద్దర్ సిద్ధాంతాలను ప్రతిబింబిస్తూ 11 అడుగుల కాంస్య విగ్రహం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** తొలి, మలి దశ తెలంగాణ పోరాటాలలో కీలక భూమిక పోషించడంతో పాటు తన పాటలతో తెలంగాణ జాతిని ఏకం చేసిన మహోన్నత వ్యక్తి, ప్రజా యుద్ధనౌక గద్దర్ 11 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటుకు పటాన్ చెరు సిద్దమైంది. తెలంగాణ జాతికి గద్దర్ చేసిన సేవలను ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్న సమన్నత లక్ష్యంతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన సొంత నిధులతో పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం ఆవరణలో 11 అడుగుల గద్దర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటికే 6 ఫీట్ల గద్దె నిర్మాణంతో పాటు 11 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణకు సిద్ధంగా ఉంది. అతి త్వరలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.



## మీకోసం ఎన్ని కష్టాలైనా భరిస్తా

- తండాల అభివృద్ధికి సహకరిస్తా.
- టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్.
- నాగర్లగడ్డ తండాలో రూ.2.50 లక్షలతో వాటర్ ప్లాంట్ ప్రారంభం.

**షాద్ నగర్, విశాలభారతి:** షాద్ నగర్ నియోజక వర్గ ప్రజల సంక్షేమం కోసం ఎన్ని కష్టాలైనా భరిస్తానని, పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ సమర శంఖం పూరించిందని, ప్రజల కష్టాలను తీర్చేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. షాద్ నగర్ నియోజక వర్గం ఫరూఖ్ నగర్ మండలం నాగర్ల గడ్డ తాండలో వీర్లపల్లిశంకర్ తన సొంతనిధులు సుమారు రెండు లక్షల యాభై వేల రూపాయలతో వాటర్

..మిగతా 2 లో

# ప్రజల గుండెల్లో చిరంజీవిగా ప్రసూన్

**మొదటిపేజీ తరువాయి**

ప్రజాసేవలో తన కుమారున్ని చూసుకుంటున్న గోపాల్ రెడ్డి ఎంతో గొప్ప వారని అభినందించారు.మా గోపన్న సేవలు అమోఘమని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎవరైనా చనిపోతే కొద్దిరోజుల్లోనే మరిచిపోతారని కానీ గోపాల్ రెడ్డి ఆయన సతీమణి సుకన్య తన కుమారుడి పేరిట ప్రతి సంవత్సరం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుండడం గొప్ప విషయం అన్నారు.ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ కన్నపేగు దూరమైతే ఆ బాధ వర్ణనాతీతం మని, చిన్న వయస్సులో కుమారుని పోగొట్టుకున్న అతని పేరుపై సేవా కార్యక్రమాలు చేపడుతూ అతని పేరును చిరస్మరణీయం చేయడం గొప్ప విషయం అన్నారు. అతని కుటుంబానికి ఆదేవుని, ఈ ప్రజల దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.మంచినీరు, రోడ్లు, చీరల పంపిణీ, అన్నదానం, పాఠశాలలకు మెటీరియల్ ఇంకా ఎన్నో సేవలను ఉచితంగా అందిస్తున్న గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు యెన్నం ప్రవీణ్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ యాదవ్, జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి, నాయకులు నటరాజన్, జగదీశ్వర్ గౌడ్, లక్ష్మీ నారాయణ గౌడ్, వెంకన్న యాదవ్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, వేణుగోపాలాచారి, పుండరీకం, చంద్రమౌళి గౌడ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# మీకోసం ఎన్ని కష్టాలైనా భరిస్తా

- **తండాల అభివృద్ధికి సహకరిస్తా.**
- **టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్.**
- **నాగర్లగడ్డ తండాలో రూ.2.50 లక్షలతో వాటర్ ప్లాంట్ ప్రారంభం.**

**షాద్ నగర్, విశాలభారతి:** షాద్ నగర్ నియోజక వర్గ ప్రజల సంక్షేమం కోసం ఎన్ని కష్టాలైనా భరిస్తానని, పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ సమర శంఖం పూరించిందని, ప్రజల కష్టాలను తీర్చేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. షాద్ నగర్ నియోజక వర్గం ఫరూఖ్ నగర్ మండలం నాగర్ల గడ్డ తాండలో వీర్లపల్లిశంకర్ తన సొంతనిధులు సుమారు రెండు లక్షల యాభై వేల రూపాయలతో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని ప్రజలు రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారని రెండు పర్యాయాలు వాళ్లు నియోజకవర్గాన్ని పాలించారని ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ఆవిష్కృతం చేశామని, సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని దీనికి ప్రజల ఆశీస్సులు సంపూర్ణంగా కావాలని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు ఐతే రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉంటారని అన్నారు. మహిళలకు చిన్నకష్టం కూడా రానివ్వమని అన్నారు. రైతులకు యువతకు విద్యార్థులకు అన్ని వర్గాలకు పెద్దపీట వేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దర్శన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఎస్టీ సెల్ తాలూకా అధ్యక్షుడు శీనునాయక్, కంసాన్ పల్లి మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్ ముదిరాజ్, సీతారాం, రవినాయక్, సత్తిరెడ్డి, ఎం.డి వహాబ్, ఎం.డి మున్నా, విలేజ్ ప్రెసిడెంట్ మల్లేష్, జగన్ నాయక్, లడ్డు, తండా మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# బోడుప్పల్ లో రెవిన్యూ ఆఫీసర్ చేతివాటం

- **బాధ్యులైన 11 మంది బిల్ కలెక్టర్స్ ను విధుల నుంచి తొలగింపు.**

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు ఏప్రిల్ 2023 మాసంలో రెండు రోజులు ఆస్తి పన్ను జమ వివరములు లేకపోవడంతో, అంతర్గత ఆడిట్ నిర్వహించి సుమారు 30.00లక్షలు జమ కాకపోవడం గమనించి, దీనికి బాధ్యులు గా ఒక రెవెన్యూ ఆఫీసర్,ఒక అకౌంటెంట్ పై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి సస్పెన్షన్ ఆర్డర్ జారీ అయ్యింది. ఇట్టి విషయంలో బాధ్యులైన 11 మంది బిల్ కలెక్టర్స్ ను విధులు నుంచి బోడుప్పల్ కమిషనర్ విధుల నుంచి తొలగించారు. వీరిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.





# భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్ మంత్రి మల్లారెడ్డి

- **నక్క ప్రభాకర్ గౌడ్**
- **రానున్న ఎన్నికల్లో మేడ్చల్ లో ఎగరేది కాంగ్రెస్ జెండానే**
- **మల్లారెడ్డి కి టార్గెట్ చెరువులే**

**శామీర్ పేట ,విశాలభారతి:** భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్ మంత్రి మల్లారెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం లోని తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో మొగుళ్ల వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ ఏ బ్లాక్ కమిటీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఏకమై పోరాడితేనే మల్లారెడ్డి ని ఓడిస్తామని నియోజకవర్గంలో ఐదు మండలాలలో ఏ చెరువుని ఖాళీగా వదిలిపెట్టావు మల్లారెడ్డి అని మంత్రిని ప్రశ్నించారు. రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి 10 ఎకరాలు 20 ఎకరాలు కబ్జా చేస్తూ నీ ఆస్తులను పెంచుకుంటూ చెరువులన్నిటిని అన్యక్రాంతం చేస్తున్నావని మల్లారెడ్డి మల్కాజ్ గిరి లో నీవు ఏమని మాట్లాడావు నేను నా అల్లుడు పాల లాంటి వాళ్ళము తెల్ల కాగితం పేపర్ లాగా మేము ఎక్కడ ఎలాంటి భూకబ్జాలు చేయలేదని ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలు నీ నిజ జీవితంలో ఉన్నాయా అని అన్నారు. మల్లారెడ్డి చేసిన భూకబ్జాలను ఎవ్వరు మర్చిపోలేదని రానున్న ఎలక్షన్లో మేడ్చల్ నియోజకవర్గం వర్గ ప్రజలు నీకు సమాధానం చెప్పే రోజు ఆసన్నమైందన్నారు. నిన్ను మేడ్చల్ నియోజక వర్గం ప్రజలు అందరూ కలిసి బొంద పెట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో మల్లారెడ్డికి దీటుగా మనందరం ఏకమై పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది టికెట్ ఎవరికీ ఇచ్చినా మనమందరం ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి మల్లారెడ్డిని రోడ్డు మీద కూర్చోబెట్టడమే ధ్యేయంగా మనందరం కార్యకర్తలం సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలకి పిలుపునిచ్చారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రావణాసుడు, నరకాసులు ఇద్దరు ఉన్నారని, రావణాసుడు రాష్ట్రాన్ని దోచుకుంటుంటే నరకాసురుడు మేడ్చల్ నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారన్నాడని నియోజకవర్గంలోని భూములను దోచుకుంటున్న నరకాసురుడికి చమరగీతం పాడాలన్నారు. నియోజకవర్గం లో ఎక్కడైనా జిల్లా పరిషత్ పాఠశాలలకు మంత్రి మల్లారెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని, రాజకీయాన్ని అవినీతిమయం చేసి ధన ధ్యేయంగా మార్చిన వ్యక్తిగా నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఏ బ్లాక్ నూతన అధ్యక్షుడు జేడిపల్లి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని, తనకు ఈ అవకాశం వచ్చేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాధాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానన్నారు. బూత్ కమిటీలను సంపూర్ణంగా నియమించి కాంగ్రెస్ మానిఫెస్టో హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్, ముజీబ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, శామీర్ పేట మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్, తూంకుంట మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మహిళా ఏ బ్లాక్ అధ్యక్షురాలు అనంతలక్ష్మీ, మూడు చింతలపల్లి మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మెస్ రెన్యూవల్ చేయండి

**ఓయూ,విశాల భారతి :** ఓయూ స్టూడెంట్ డీన్ ప్రొఫెసర్ రాజేందర్ నాయక్ కు 3000వేల రూపాయలతో మెస్ రెన్యువల్ చేయాలని బుధవారం వినతిపత్రం విద్యార్థులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో టి.ఎస్.పి జాక్ స్టేట్ చైర్మన్ చంద్రశేఖర్, ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ ఓయూ ప్రెసిడెంట్ మధుమతి వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు వికాస్, ప్రకాష్, సంతోష్, వెంకటేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.




# ఉద్యోగాలపై "ఆశ" లేకుండా చేయెుద్దు

- **షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి**
- **తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం.**

**షాద్ నగర్,విశాలభారతి:** ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఉద్యోగాలు చేస్తున్న తమ సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగాలపై "ఆశ" లేకుండా చేయెుద్దని ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను ముట్టడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్లకు ఇచ్చే పారితోషకాన్ని పెంచి, ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించాలని అన్నారు. తమ పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని, వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించి సమస్యలు విన్నవించారు.

ఆశాలకు కేవలం రూ.9,750 పారితోషికం మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. గతంతో పోలిస్తే ఆశ వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగిందని, పారితోషికంతో పాటు పారితోషకాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశాలతో చేయిస్తున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, సిఐటియు నాయకులు రాయి కంటి గోపాల్, ఈశ్వర్ నాయక్, ఆశ వర్కర్ యూనియన్ నాయకులు లలిత, రాధిక, అనిత, సునీత, జహంగీర్, బి.పావని, షకీలా బేగం, అంజలి, యాదమ్మ, సుజాత, వసంత, మంజుల, పార్వతి, మౌనిక, కీర్తన, నవనీత, రమాదేవి, సుమలత, రాధిక, లక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# బలిదానాల తెలంగాణను బర్బాద్ చేసింద్రు




- **రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుంది.**
- **కాంగ్రెస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ.**
- **ఆరు గ్యారెంటీస్ అమలు చేయడం పక్కా.**
- **టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.**

షాద్ నగర్,విశాలభారతి: అమరుల బలిదానాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను మొత్తం బర్బాద్ చేశారని, కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు అమర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా కమ్మదనంలో జరిగిన కార్యక్రమంలో వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరీ సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల ఇంటింటి ప్రచారంతో ప్రజల గుండె తలుపు తట్టామని,ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ,ఆరు గ్యారెంటీలను అమలు చేయడం పక్కా అని అన్నారు.

గత 9సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో వ్యయ ప్రయాసలను తట్టుకొని కూడా కాంగ్రెస్ జెండాను భుజానికి ఎత్తుకున్నారు. వారి కష్టం వృధా కాదని, ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా ఆపడం ఎవరితరం కాదన్నారు. ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలను స్వాగతిస్తున్నారన్నారని, మేము గడపకు చేరకముందే ప్రజలు మీరు ఏ గ్యారెంటీ ఇవ్వకున్న కాంగ్రెస్ ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నామంటున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు డిసైడ్ అయ్యామని చెబుతుండటం ప్రజలు ఈ ప్రభుత్వంపై ఎంత విసుగుచెంది వున్నారో అర్థం అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలకున్న అసంతృప్తియే కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురానుందన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అరుణఅంజయ్యగౌడ్, బాలరాజ్ గౌడ్, రఘు, చెంది తిరుపతిరెడ్డి, కృష్ణయ్య, నర్సింలు, అబ్దుల్లా, సీతారాం, విఠలయ్య, చిన్నయ్య, నర్సింలు, తిరుపతయ్య, శ్రీకాంత్, చంద్రశేఖర్, దేవగిరి రాజు, సత్యనారాయణ, రాఘవేందర్, శివ, మాధవరెడ్డి, చెన్నయ్య, గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐ.ఆర్ 20శాతానికి పెంచాలి



సైరెడ్డి లక్ష్మికాంత్ రెడ్డి

**మేడిపల్లి,విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన మధ్యంతర భృతిని ఐదుశాతం నుండి ఇరవై శాతానికి పెంచాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(టి.ఎస్.పి.టి.ఎ)మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సైరెడ్డి లక్ష్మికాంత్ రెడ్డి డిమాండ్ చేసారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐ.ఆర్ పట్ల ఉపాధ్యాయ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని ఆయన అన్నారు.ఐ.ఆర్ ను 20శాతానికి పెంచటంతో పాటు,ఇప్పటికే పెండింగ్ లో ఉన్న మూడు డి.ఏ లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లక్ష్మికాంత్ రెడ్డి కోరారు.



# డీన్ ప్రో.అర్జున్ రావు కు చరిత్ర శాఖ ఆధ్వర్యంలో సత్కారం

**ఓయూ,విశాలభారతి:** ఓయూ ఆర్ట్స్ కళాశాల సోషల్ సైన్సు డీన్ గా ఇటీవలే నియమిథులైన ఓయూ చరిత్ర శాఖ సీనియర్ అధ్యాపకులు ప్రో. అర్జున్ రావు కుతడిని మంగళవారం చరిత్ర శాఖ హెడ్ ప్రో.బి.లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విభాగం ప్రొపెసర్ ప్రో. ఇందిర, డా.పి.రమేష్, డా.ఎ. అరుణ, ప్రో.జి.అంజయ్య పాల్గొన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రో. అర్జున్ రావు ను విద్యార్థులు వేరు వేరుగా ఘనంగా సన్మానించారు. అయిన కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. డీన్ పదవికి వన్నె తెచ్చేందుకు కృషి చేస్తానని ప్రోఅర్జున్ రావు తెలిపారు.





# డిఎస్పీ కరపత్రాల ఆవిష్కరణ

**ఓయూ,విశాలభారతి:** ధర్మ సమాజ్ ప్రోగ్రాం స్టూడెంట్స్ వింగ్ ఆవిర్భావ కరపత్రాన్ని మంగళవారం ఓయూ చీఫ్ వార్డెన్ కోరెములు. శ్రీనివాస్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈనెల అక్టోబర్ 9న, మాన్యవర్ కాన్షీరామ్ వర్ధంతి నివాళులు అర్పిస్తూ, విద్యార్థులు రాజకీయాలు చేయట్లేదు కాబట్టే అసమర్థులు రాజ్యాన్ని పాలిస్తున్నారు కాబట్టి విద్యార్థులే రాజకీయాలు చేయాలనే ఆలోచనతోనే ధర్మసమాజ్ ప్రోగ్రాం స్టూడెంట్స్ వింగ్ ఆర్గనైజేషన్ ప్రారంభించబోతున్నట్లుగా ఓయూ విద్యార్థులు కార్తిక్,సైదాబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,రాజు,కార్తిక్,తరుణ్, పాల్గొన్నారు.

# బిఎస్పి కేశంపేట మండల అధ్యక్షుడిగా సొంటె శ్రీనివాస్ నియామకం



**షాద్ నగర్, విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం బిఎస్పి కేశంపేట మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన సొంటె శ్రీనివాస్ నియమితులయ్యారు.శ్రీనివాస్ ను నియమిస్తూ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేసారు. తనపై నమ్మకంతో మండల బాధ్యతను అప్పగించినటువంటి జిల్లా అధ్యక్షులు లింగం, నియోజకవర్గ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపాడు.ఆర్ఎస్పీ నాయకత్వంలో నాపై నాయకుల ఆదేశాల మేరకు మండలంలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ ప్రోటోకాల్ ను గౌరవిస్తానని,రాబోయే ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తును ప్రభావశీల శక్తిగా ప్రజల్లోకి తీసుకెళ్తానని శ్రీనివాస్ అన్నారు.





# గుమ్మడిదల గ్రామాలు అభివృద్ధికి ప్రతీకలు

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **రూ. 12 కోట్ల 30 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరు(గుమ్మడిదల) విశాలభారతి:** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ, పల్లెలను ప్రగతికి ప్రతికలుగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీలలో 12 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, తదితర అభివృద్ధి పనులకు మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల వలె పరిగెత్తిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో తెలంగాణలోని ప్రతి పల్లె అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేవని అన్నారు. నేడు పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతినెల గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పాలకవర్గం సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రగతి పథంలో తెలంగాణ పల్లెలు

- **రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభ్యిద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు**
- **రూ. 22 కోట్లతో మంగలిగూడెం నుండి లింగంధన వరకు బీటీ రోడ్డు ప్రారంభోత్సవం.**
- **సంగెం గ్రామంలో రూ. 2 కోట్లతో అంతర్గత సిసి రహదారుల ప్రారంభోత్సవం.**

**షాద్ నగర్, విశాలభారతి:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ పల్లెలు ప్రగతిపథంలో పయనిస్తున్నాయని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభ్యిద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు.మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం సంగెం అదేవిధంగా అల్వాల గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ నేతృత్వంలో 22 కోట్ల రూపాయల విలువైన బిటి రోడ్డు, 2కోట్ల విలువైన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం సంగెంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని త్రాగునీరు లేక గోసపడ్డారని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. గత టిడిపి హాయంలో నియోజకవర్గానికి చాలాసార్లు వచ్చానని అప్పుడు జరగని అభివృద్ధి ఇప్పుడు నియోజకవర్గంలో కనిపిస్తుందని అన్నారు. తెలంగాణ రాక ముందు ఆంధ్రాలో ఒక ఎకరం అమ్మితే తెలంగాణలో 100 ఎకరాలు వచ్చేవని నేడు ఈ రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో 100 ఎకరాలు వస్తాయని అన్నారు. మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రాలను ప్రసాదించిన మహానుభావులు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు అదేవిధంగా కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని అన్నారు. మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా ఈ ఇరువురు ముఖ్యమంత్రులు ఎంతో కృషి చేశారని చరిత్రలో వీరికి ప్రత్యేక స్థానం ఉంటుందని ఆయన అన్నారు. మహిళలకు గతంలో 200 రూపాయల పింఛన్ ఉన్నప్పుడు కుటుంబ సభ్యులు ఎవరు పలకరించే వారు కాదని అన్నారు. వృద్ధులకు వచ్చే పింఛన్లు తీసుకొని ఇప్పుడు మంచి గౌరవం లభిస్తుందని అత్తలను కోడల్లు బాగా చూస్తున్నారని చమత్కారంగా మాట్లాడారు.ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో రోడ్లకు మహర్దశ లభించిందని వేల కోట్లాది రూపాయల నిధులు కేటాయించి మహర్దశ లభించిందని అన్నారు.

ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ వై. రవీందర్ యాదవ్, షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ రావు, గ్రామ సర్పంచ్ లు రేణుకజంగయ్య , శ్రీలతశ్రీనివాస్, జగదీశ్వర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, గణేష్, షకీల్, యాదగిరి, సలీం, యెన్నం మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, వేణుగోపాలచారి, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ జట్టుకు..

**భేల్ భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు ఎంపిక**



**పటాన్ చెరు(రామచంద్రాపురం)విశాలభారతి** ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ జట్టుకు రామచంద్రాపురంలోని భేల్ టౌన్ షిప్ లోని భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ పోటీల్లో భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు గర్ల్స్ అండర్ 17 విభాగంలో గగన, బాయ్స్ అండర్ 14 విభాగంలో శ్రీకేష్ రెడ్డిలు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైనందుకు స్కూల్ యాజమాన్యం, కుటుంబ సభ్యులు, స్నేహితులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. సుమారు 200 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా గగన, శ్రీకేష్ రెడ్డి ప్రతిభ చూపారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు తరపున వీరు పాల్గొంటారు.



# బాపూజీ జీవితం అన్ని తరాలకు ఆదర్శనీయం

- **బాపూజీ జీవితం అన్ని తరాలకు ఆదర్శనీయం**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- అమీన్ పూర్ లో ఘనంగా మహాత్మా గాంధీ కాంస్య విగ్రహ ఆవిష్కరణ**
- **రూ. 28 లక్షలతో నిర్మించిన యూత్ బిల్డింగ్ ప్రారంభం**

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి :** జాతిపిత మహాత్మా గాంధీ జీవితం అన్ని తరాలకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రామ ముఖద్వారం వద్ద 30 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని సోమవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. అనంతరం పదో వార్డులో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన యూత్ బిల్డింగ్, శ్యామ్ రాక్ అపార్ట్మెంట్స్ లో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. అమీన్ పూర్ మున్సిపాలిటీ ముఖద్వారంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. నేటితరం యువత బాపూజీ ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన గురుతర బాధ్యత ఉందన్నారు. శాంతి సంయమనం ద్వారా ఏదైనా సాధించవచ్చని నిరూపించిన గొప్ప స్ఫూర్తి ప్రదాత బాపూజీ అని కొనియాడారు. యువత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు, సొంతంగా నిలదొక్కుకునేలా స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బాల్ రెడ్డి పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారమే ధ్యేయం

- **డివిజన్లో మౌలిక వసతులు కల్పిస్తాం**
- **ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి విశాల భారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మంగళవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్ జయభారత్ నగర్ సమతా నగర్ కాలనీలలో రూ.73.70లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సిసి రోడ్డు, మహిళా మండలి భవనం నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని తెలంగాణ ప్రభుత్వం సమానంగా చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో ప్రధానమైన మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వార్డు మెంబర్లు,ఏరియా కమిటీ మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.